నవభూమి
జిల్లా అనుబంధం
10 సెప్టెంబర్,2024 మంగళవారం | పేజీలు:9
www.epaper.navabhoomi.in

# విఘ్నేశ్వరుడి లడ్డు

## సొంతం చేసుకున్న ముచ్చేలి మునిశేఖర్ రెడ్డి

- రికార్డు ధర పలికిన అన్న స్వామి పల్లి లడ్డు



**రేణిగుంట,సెప్టెంబర్9(నవభూమి)** 'రేణిగుంట మండలం అన్న స్వామి పల్లి లో గణేష్ యువత ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి మహోత్సవాలలో భాగంగా సోమవారం మూడవరోజు స్వామివారి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఊరేగింపుకు ముందుగా స్వామివారి లడ్డు వేలంపాట నిర్వహించారు. 40 కేజీల లడ్డు ప్రసాదాన్ని సొంతం చేసుకునేందుకు భక్తులు హోరాహోరీగా వేలంపాటలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన ముచేలి మునిశేఖర్ రెడ్డి రికార్డ స్థాయిలో 80 వేల రూపాయలకు లడ్డూని సొంతం చేసుకున్నారు. అదేవిధంగా దేవుడు హారం కు జరిగిన వేలంపాటలో కూడా 55 వేలు పాట పాడి మునిశేఖర్ రెడ్డి సొంతం చేసుకున్నారు. ఉత్సవ నిర్వాహకులు మునిశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించి దేవుడు లడ్డును అందించారు. అనంతరం వినాయకుడు మండపం నుంచి మునిశేఖర్ రెడ్డి ఇంటి వరకు బ్యాండ్ వాయిద్యాలు బాణాసంచా పేలుళ్ల మధ్య ఒరేగింపుగా లడ్డును తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా ముచ్చెల్లి ముని శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆ మహా విగ్నేశ్వరుని లడ్డుని వేలం పాటలో తనకు రావడంపై చాలా సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం దేవుడు హారం వేలం పాట 55 వేలు కూడాతనకే రావడంపై ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు గ్రామం పై తన కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనసంపల్లి విఘ్నేశ్వరుని యువత ప్రోత్సాహంతో వారి సహకారంతో ఇంతటి మహోన్నతమైన విగ్నేశుని ఉత్సవకమిటీ విజయోత్సంగా వినాయకుని ఊరేగింపులో పాల్గొనడం చాలా ఉత్సాహత భరితంగా, పాల్గొనడం చాలా ఆనందకరంగా ఉందంటూ తెలిపారు. అనంతరం వినాయకుని ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర్ రెడ్డి, కుమార్ రెడ్డి, కపిల ముని రెడ్డి, గిరిధర్ , శేఖర్, సూరి, ముచ్చేలి నవీన్, మునయ్య యాదవ్, మనోజ్, పేరూరు నవీన్,చొక్కా గిరి, జీవన్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## సీఎం సార్.. మాకు

# పర్మినెంట్ చేయండి

- గత 15 సంవత్సరాల నుంచి కాంట్రాక్ట్ నర్సులుగా విధులు నిర్వహిస్తున్నాం
- జీవో నెంబర్ 115 ను వెంటనే రద్దు చేయండి
- కాంట్రాక్ట్ నర్స్ గ్రీస్ జీవో నెంబర్ 115ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ
- నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ నర్సుల నిరసన




**నెల్లూరు,సెప్టెంబర్ 9, (నవభూమి)::** 2024 వ సంవత్సరంలో సెప్టెంబర్ 4వ తేదీన జీవో నెంబర్ 115ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని.. ఈ జీవో వల్ల తమకు ఎంతో అన్యాయం జరుగుతుందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి.. జీవో నెంబర్ 115ను వెంటనే రద్దు చేయాలని నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ నర్సులు డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 115 ను రద్దు చేయాలని కోరుతూ నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు గ్రీస్,నాగరాజులు మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల జిఎన్ ఎం, నాలుగున్నర సంవత్సరాల బీఎస్సీ,రెండు సంవత్సరాల ఎంఎస్ సి నర్సింగ్ చదివి నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. ఏఎన్ఎం చదివి ఏఎన్ఎం నర్సులని 18 నెలలు ట్రైనింగ్ ఇచ్చి.. వారందరినీ ఆర్ ఎన్,ఆర్ ఎం సర్టిఫికెట్స్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి.. ఇక్కడ ఖాళీలు ఉంటే అక్కడ వాళ్లకి ఉద్యోగ నియమాలు చేయాలని.. జీవో నెంబర్ 115 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం సరికాదన్నారు.ఈ జీవో నెంబర్ ను వెంటనే వెనక్కి తీసుకొని.. తమకు రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు.ప్రభుత్వ ఆసుపత్రులలోని పిహెచ్ సి,సిహెచ్ సి,టీచింగ్ హాస్పిటల్లలో కాంట్రాక్ట్ పద్ధతిలో 15 సంవత్సరాల నుంచి నర్సులుగా విధులు నిర్వహిస్తున్న.. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం దారుణం అన్నారు. స్టాఫ్ నర్స్ లకు మూడు ప్రమోషన్స్ మాత్రమే ఉన్నాయని,అందులో ఏఎన్ఎంలకు సూపర్వైజర్లుగా,పీహెచ్ గా,సిహెచ్ఓ గా పదోన్నతులు ఉన్నప్పటికీ అవి గాక వారికి స్టాఫ్ నర్స్ గా పదోన్నతి అన్యాయమన్నారు.2010వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు స్టాఫ్ నర్స్ లకు రెగ్యులర్ నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు.కనీసం సరైన వేతనం కూడా అమలు చేయలేదన్నారు.కరోనా సమయంలో తమ ప్రాణాలను బలంగా పెట్టి.. విధులు నిర్వహించి ఎంతోమంది ప్రాణాలను కాపాడామని గుర్తు చేశారు.తమ సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి.. రెగ్యులర్ చేయకపోవడం బాధాకరణమన్నారు.ఇంకనైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించి.. జీవో నెంబర్ 125 రద్దు చేసి.. తమకు రెగ్యులర్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ నర్సులు,తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేత విజయబాబుకి మాతృవియోగం

### ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు





**రెడ్డిగూడెం, సెప్టెంబర్ 7(నవభూమి):** రెడ్డిగూడెం మండలం పాతనాగులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కలకొండ వీర వెంకట సత్యనారాయణ (విజయబాబు) కి మాతృవియోగం కలిగింది.గత కొంతకాలం నుంచి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కలకొండ నిర్మలాదేవి శుక్రవారం తుదిశ్వాస విడిచారు.ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాతనాగులూరు గ్రామంలో వారి నివాసానికి విచ్చేసి ఆమె పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆమె పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. విజయబాబు ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సహాయ చర్యలకు ముందుకొస్తున్న మత సంస్థలు

**మైలవరం, సెప్టెంబర్ 9(నవభూమి):** మైలవరం ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో వరద ముంపుకు గురైన కుటుంబాలకు చేయూతగా మేముసైతం అంటూ మత సంస్థలు ,నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా నిత్యావసరాలు, కూరగాయలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు.సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో 12 వందల కుటుంబాలకు పైగా సహాయం అందించారు.వరద భాదిత సహాయక కిట్లను 3 ట్రాక్టర్లు 2 ట్రక్కు ఆటో వాహనాల ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా పంపిణీ కోసం తరలిస్తున్నారు.నియోజకవర్గంలో వరద ముంపు ప్రాంతాలైన మైలవరం చంద్రబాబు నగర్, నారాయణ నగర్, ఇబ్రహీంపట్నం, వైయస్సార్ కాలనీ ల్లో పంపిణీ కొనసాగుతుంది.దీన స్థితిలో ఉన్న వరద భాదిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్చందంగా ముందుకు రావాలని ఈ సంధర్బంగా కోరడమైనది.



# అంతర్రాష్ట్ర రాగి దొంగల ముఠా అరెస్ట్

- రూ 9. లక్షలు నగదు 25 కేజీల కాపర్ వైరు, ఐచర్, కారు,స్వాధీనం
- నది తీరా ప్రాంతంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్లే వారి టార్గెట్
- పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు
- ఇంకా నలుగురు ముద్దాయిలు పరారీలో
- వివరాలు వెల్లడించిన డిఎస్పి శ్రీనివాస్ ఆచారి





**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 09 (నవభూమి):** గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్స్ఫార్మర్లలో ఉన్న కాపర్ వైర్లు దొంగలించిన మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు ఎమ్మిగనూరు డిఎస్పి కె శ్రీనివాస్ ఆచారి, తెలిపారు.ఎమ్మిగనూరు రూరల్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి కే శ్రీనివాస్ ఆచార్ , సిబ్బందితో కలిసి సోమవారము పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా కర్నూలు జిల్లా నందు మంత్రాలయం,మాధవరం,నందవరం, కోసిగి, తదితర ప్రాంతాల్లో తుంగభద్ర నది పరివాహక ప్రాంతాల్లో ఉన్నటువంటి గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ పంపు చెట్లును పగలగొట్టి అందులోని రాగి వైర్లు,రాగి ప్లేట్లు, ఆయిల్ ను దొంగలించుకొని లక్షల రూపాయల నష్టాన్ని కలిగించడంతో ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంత్రాలయంలో మూడు కేసులు, నందవరంలో మూడు కేసులు కోసిగిలో ఒక కేసు డోన్,లో ఒక కేసు కడప జిల్లా కమలాపురంలో ఒక కేసు నమోదయ్యాయి. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడమే కాకుండా తుంగభద్ర నదిలోని నీళ్లను లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా లిఫ్ట్ చేసి రైతులు సాగు భూములకు సకాలంలో నీరు అందించిన యంత్రాలను మొత్తం నిర్వేర్యం అయిపోవడంతో తుంగభద్ర నది పరిహాక ప్రాంతాల్లోని రైతుల సాగుకు త్రీవ ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితులను గమనించిన కర్నూలు జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు మంచి చేయాలని సంకల్పంతో ఎమ్మిగనూరు ఇన్చార్జి డిఎస్పి కె శ్రీనివాస్ ఆచారి, ఆధ్వర్యంలో కర్నూల్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రసాదు, కర్నూల్ సెంటర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శేషయ్య, కర్నూల్ సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, నేతృత్వంలో సిబ్బందితో ఒక ప్రత్యేక బృందంగా ఏర్పాటు చేసి తగిన సూచనలు ఎప్పటికప్పుడు కర్నూల్ ఎస్పీ బిందు మాధవ్,ఇవ్వడంతో సదురు పోలీస్ బృందం గత రెండు నెలల క్రితం తుంగభద్ర నది పరివాహక ప్రాంతాలలోని గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ లను పగలగొట్టి అందులోని రాగి వైర్లను, కాపర్ వైర్లను, దొంగతనం చేసినటువంటి మహారాష్ట్ర గ్యాంగ్ గా గుర్తించడం జరిగింది. మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ దొంగల ముఠా మళ్లీ నేరం చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు వస్తున్నారని కచ్చితం సమాచారం మేరకు ఎమ్మిగనూరు రూరల్ సీఐ విక్రమ్ సింహ, సర్కిల్ పరిధి నందవరం ఎస్సై శ్రీనివాసులు, మంత్రాలయం సీఐ రామంజులు, వారి సర్కిల్ పరిధి మాధవరం ఎస్సైని సిబ్బందిని అలర్ట్ చేయడంతో పోలీసులు అందరూ కలిసి మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన దొంగల ముఠాను మొబైల్ లొకేషన్ ఆధారంగా ముద్దాయిలను నందవరం మండలం నాగులదిన్నే గ్రామములో బ్రిడ్జి పైన పోలీస్ అధికారులు సిబ్బంది కలిసి ఆదివారం సాయంత్రం 6 గంటలకు పంచాయితీ దారుల సమక్షంలో అరెస్టు చేయడం జరిగింది . అరెస్ట్ అయిన ముద్దాయిలు వివరాలు మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన 1. మొదటి ముద్దాయి కరణ్ సరవదే 19 వయసు తండ్రి బాబన్ సరవదే2. రెండవ ముద్దాయి కరీముద్దీన్ 47 వయసు తండ్రి సయ్యద్ జనులాబుద్దిన్ 3. మూడవ ముద్దాయి షేక్ జహీర్ 48 వయసు తండ్రి షేక్ నజీర్ వీరందరూ మహారాష్ట్ర రాష్ట్రానికి చెందినవారుగా గుర్తించారు.కాపర్ వైర్లను దొంగలించడానికి వినియోగించినటువంటి ఒక ఐసర్ మిషన్ లారీ నెంబర్ %వీఎ22ాాచీ% 1154 మరియు మహేంద్ర జీప్ నెంబర్ %వీఎ 23జు% 8141 లను కూడా స్వాధీనపరచుకొని పై కనపరిచిన ముద్దాయిల వారి వద్ద నుండి రూ.9 లక్షల నగదు మరియు 25 కేజీల కాపర్ వైర్లను వారి వద్ద నుండి స్వాధీనం చేసుకోవడమైనదని ఎమ్మిగనూరు ఇన్చార్జి కే శ్రీనివాస్ ఆచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు రూరల్ సిఐ విక్రమ్ సింహ, నందవరం ఎస్ఐ శ్రీనివాసులు, మంత్రాలయం సిఐ రామంజులు, మాధవరం ఎస్ఐ పోలీస్ సిబ్బంది, ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ కుటుంబ సభ్యులకు పరామర్శ

**వెల్వడం, సెప్టెంబర్ 9(నవభూమి):** తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పరామర్శ, మన మైలవరం నియోజక వర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారం వెల్వడం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్త హరిజన వాడకు చెందిన యలమర్తి రోశయ్య (65) అనారోగ్యం తో సోమవారం ఉదయం మరణించినాడు.విషయం తెలుసుకొని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ప్రత్తిపాటి ప్రభాకర్ మరియు సెక్రటరీ గుంజి రాంప్రసాద్ లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు వారి సొంత నిధులతో 5000 రూపాయలు,మరియు 25 కేజీ ల బియ్యం ఆర్థిక సాయం అందజేశారు. మరియు మరో కార్యకర్త హరిజన వాడకు చెందిన తొమ్మండ్రు బాబూరావు(51)గారు అనారోగ్యంతో మరణించినాడు వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు వారి సొంత నిధులతో ఆర్థిక సాయం అందజేశారు..ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రత్తిపాటి ప్రభాకర్ , సెక్రెటరీ గుంజి రాంప్రసాద్, తెలుగు యువత గోచిపాత నవీన్ . ప్రత్తిపాటి రవితేజ,ప్రత్తిపాటి రాజా, ప్రత్తిపాటి సురేష్, గరికపాటి జయరాజు,ప్రత్తిపాటి నాగేశ్వరరావు,ప్రత్తిపాటి పాపారావు,వేముల నాగరాజు, ప్రత్తిపాటి రాము, కొడవటి మురళీ,ప్రత్తిపాటి కిరణ్, ప్రత్తిపాటి కోటేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పూర్తిగా దెబ్బతిన్న వరి పంట



**నందిగామ, సెప్టెంబర్ 9(నవభూమి):** నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం సోమవారం నందిగామ మండల%శీ% కంచల గ్రామంలో నందిగామ మండల వ్యవసాయ,రెవిన్యూ అధికారులతో కలిసి కంచ్చేలో మునేటి వరద వల్ల పూర్తిగా నష్టపోయిన పంట పొలాలను నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్. పరిశీలించారు.ఈ సందర్భంగా వీరాస్వామిన్ మాట్లాడుతూ వరద వల్లనష్ట పోయిన ప్రతి ఒక్క రైతు నీ ఆదుకునేందుకు శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తో మరియు విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని తో మాట్లాడి నష్ట పరిహారం రావటానికి కృషి చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో కంచల గ్రామ తెలుగుదేశం పార్టీసీనియర్ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీనివాసరావు, మాదాల సురేష్, పెర్నా వేణు, సీతారామయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉదయ్ శంకర్‌కు వీడ్కోలు పలికిన అధికారులు, బంధుమిత్రులు

**నెల్లూరు,సెప్టెంబర్ 9,(నవభూమి)::** ఏపీఎస్ఆర్టీసీలో కండక్టర్ గా 30 సంవత్సరాల నుంచి తిరునగరి ఉదయ్ శంకర్ విధులు నిర్వహిస్తూ.. ఆగస్టు 31వ తేదీన తిరునగరి ఉదయ్ శంకర్ ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా నెల్లూరు నగరంలోని ఏనుగుల సుంద రామిరెడ్డి ఆడిటోరియం ఫంక్షన్ హాల్ లో తిరునగరి ఉదయ్ శంకర్ ఉద్యోగ విరమణ సభ నిర్వహించారు.ఈ సభకు ముఖ్యఅతిథిగా నెల్లూరు వన్ డిపో డిఎం మురళీకృష్ణ,అసిస్టెంట్ మేనేజర్ శ్రీధర్ లు పాల్గొని.. ఆర్టీసీ సిబ్బంది, ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ నాయకులు,బంధుమిత్రులతో కలిసి ఉద్యోగ విరమణ చేసిన తిరునగరి ఉదయ్ శంకర్ కు పూలమాలలు,పుష్పగుచ్ఛాలు అందజేసి.. శాలువాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.ఉద్యోగ విరమణ చేసిన తిరునగరి ఉదయ్ శంకర్ సేవలను పలువురు కొనియాడారు.ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన తిరునగరి ఉదయ్ శంకర్ మాట్లాడుతూ తన ఉద్యోగ విరమణ సందర్భంగా తనకు పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేసి.. శాలువాలతో సత్కరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు వన్,టు డిపోల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# మనసున్న మారాజు ఎంఎల్ఏ వసంత

- ప్రసాద్‌నగర్ వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ
- కౌన్సిలర్ల వల్లూరు. అమ్మాజీ-పులి అరుణ





**మైలవరం, సెప్టెంబర్ 9(నవభూమి):** ప్రసాద్ నగర్ 22,24 వ వార్డులో భీమరాజు గుట్ట వరద బాధిత కుటుంబాలకు బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో అధికారులు తో కలసి అమ్మాజి పాల్గొని నిత్యావసర సరుకులు పంపిణీ చేయటం జరిగినది.ముంపు ప్రాంతాల ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రసాద్ నగర్ , భీమరాజు గుట్ట ప్రాంతంలో ప్రభుత్వ అధికారులతో కలసి 22 వ వార్డు కౌన్సిలర్ వల్లూరు. అమ్మాజీ ,24 వ వార్డు కౌన్సిలర్ పులి.అరుణ కుమారి ప్రారంభించి నిత్యవసర సరుకులు బియ్యం కందిపప్పు మంచినూనె బంగాళదుంపలు, ఉల్లిపాయలు, పంచదార ,పాలు తదితర సరుకులు పంపిణీ చేయటం జరిగినది.ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ వల్లూరు అమ్మాజి మాట్లాడుతూ మన మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్క కుటుంబానికి నిత్యవసర సరుకులు, బియ్యం పంపిణీ కార్క్ర్యమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి సకాలములో ప్రజలకు అందేలా చూడాలని చెప్పడం జరిగినది అని,ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.వారం రోజుల నుండి వరద ముప్పు ప్రాంతాలలోమన ఎంఎల్ఏ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రాణాలను కూడా లెక్క చేయకుండా బుడమేరు,వరద నీరుని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో కలిసి కట్టడి చేసి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ఒక ధైర్యాన్ని ఇచ్చి, నేను అండగా ఉంటానని ప్రజలకి భరోసా ఇచ్చిన గొప్ప మనసున్న మారాజు మన ఎంఎల్ఏ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు మరియు టిడిపి వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బై... బై గణేశా....

- తిరుగు ప్రయాణంకు బయలుదేరిన గణనాథులు
- ఘనంగా ఎల్.ఎల్.సి కాలువలో నిమజ్జనం
- లంబోదర ఇక సెలవు



**కౌతాళం, సెప్టెంబర్09(నవభూమి న్యూస్)** మండలంలో సోమవారం మూడోరోజు గణనాథులను నిర్వాహకులు నిమజ్జనానికి తరలించారు. ఉదయం నుండి గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఆయా మండపాల వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రామాల ముందు తీసుకొని వెళ్లి మంటపంలో కూర్చొని పెట్టి దీప, ధూప నైవేద్యాలు తో ప్రత్యేక పూజలు నిర్వహించి నా ముందర భక్తి శ్రద్ధలతో భజనలు, సినిమాపాటలు, భక్తి పాటలు డిజె పలురకలైన నృత్య సంగీత పాటలు డ్యాన్స్ లు చేసి నన్ను అలరించిన ఎలా పొగడగలను మీ గ్రామాలన్ని సుఖ సంతోషాలు తో పాడిపంటలతో ఆనందంగా ఆరోగ్యం గా ఉండాలని వర్ధిల్లమని ప్రజలు వేడుకున్నారు. సోమ వారం లంబోదర రుల నిమజ్జనం సందర్భంగా మండల నాయకులు వైసీపీనాయకులు తెలుగుదేశం నాయకులు, బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు చేసి అది దేవుళ్ళని మొక్కులు తీర్చుకున్నారు.గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ సభ్యులు,, డివిజన్ ఉత్సావ కేంద్ర కమిటీ వాల్మీకి సభ్యులు విశ్వ హిందు పరిషత్ అధ్యక్షులు,మండల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మారుతిమోహన్ అధ్యక్షత న ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం కు గణపతి దేవుళ్లను ప్రారంభించారు.దర్గా నుంచి ప్రారంభం అయి బిస్మిల్లా సర్కిల్,పాత బస్టాండ్, బుడ్డప్ప సర్కిల్ నుంచిబారి ఊరేగింపు తో కదిలిన లంబోదరులు వేలాది మంది భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భారీగా ఊరేగింపు గా బయలుదేరి రాత్రి కేసి కెనాల్ లోగణపతి విగ్రహాలను నిమజ్జనం చేశారు. కేసి కెనాల్ దగ్గర భారీగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా వారికి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. అనంతరం కేసి కెనాల్ దగ్గర ఎమ్మెల్యే అదేశాలు మేరకు సర్పంచ్ పాలదినకర్,అశోక్ సిబ్బంది చిత్రన్నాం పొట్లాలు ప్రసాదాలు అందజేశారు.మదిన మసీదు దగ్గర అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో చల్లటి మజ్జిగ, మరియు నీళ్ల ప్యాకెట్లు అందజేశారు.మారుతిమోహన్, సుబ్బా రాజు, రాఘవేంద్ర రెడ్డి, అందరికి శు భం కలగాలని కోరారు.ఎల్ ఎల్ సి కాలువ లో నిమజ్జనం జరిగే దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ,సిఐ మరియు పోలీసు సిబ్బంది భారీగా ఏర్పాట్లు చేశారు.



# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు
- వేలం పాటల్లో లడ్డూలను దక్కించుకున్న భక్తులు





**హొళగుంద. సెప్టెంబర్ 09(నవభూమి)** గత మూడు రోజులుగా పూజలు అందుకున్న గణనాథులు మండలంలో సోమవారం నిమజ్జనానికి బయలుదేరారు. ప్రత్యేక మండపాలు, పూజలు జరుగగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మండలంలో అధికారుల ఆంక్షల నడుమ మండపాలు ఏర్పాటు చేసుకుని విగ్రహాలను నిలుపుకోగా మూడు రోజులుగా పూజలు అందుకున్న వినాయకుడు సోమవారం మండపాల నుంచి ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్ళి నిమజ్జనం అయ్యారు. ఈసందర్భంగా గజ్జహళ్లి గ్రామంలో బీసీ కాలనీ లో వినాయకుడి దగ్గర నిర్వహించిన వేలంపాటల్లో స్వామి వారి లడ్డూ 4000 రూపాయలకు కురువ







అన్మాష్ దక్కించుకున్నారు. అనంతరం భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ఎస్ఐ బాలనరసింహులు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు.

## వరద ప్రాంతాలలో పూర్తిస్థాయి పారిశుద్ధ్య నిర్వహణ పనులు

### ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు




**విజయవాడ, సెప్టెంబర్ 9,(నవభూమి)::** వరద ముంపుకు గురైన విజయవాడను పూర్వస్థితికి తెచ్చేందుకు ప్రత్యేక కార్మిక బృందాలతో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను వేగవంతం చేస్తున్నామని ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణల ఆదేశాల మేరకు విజయవాడలోని రామలింగేశ్వర నగర్,నీలావాణి రోడ్డు ప్రాంతాలలో ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు పారిశుధ్య కార్మికులకు పలు సూచనలు,సలహాలు అందిస్తూ.. పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. డివిజన్ పరిధిలో కేటాయించిన అన్ని ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టి,ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు.

## నిత్యావసర వస్తువుల పంపిణీ

**జగ్గయ్యపేట ,సెప్టెంబర్ 9(నవభూమి):** జగ్గయ్యపేట పట్టణ ప్రముఖులు ఆర్య వైశ్య నాయకులు జె ఆర్సి విద్యాసంస్థ కరస్పాండెంట్ సెక్రటరీ పెనుగొండ రాజీవ్ జన్మదిన సందర్భంగా వృద్ధులకు నిత్యవసర వస్తువులను రామయ్య కు అందజేశారు . ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా కమిటీ చైర్మన్ కాకరపర్తి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో రాజీవ్ దంపతులకు సన్మానించారు. ఈకార్యక్రమ%శీ% లోవాసవి కపుల్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు కొత్త కృష్ణారావు, కపుల్స్ క్లబ్ అధ్యక్షురాలు వాసా నాగమణి, కార్యదర్శి దార సూర్యకళ రాజా, ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం బిల్డింగ్ కమిటీ చైర్మన్ పేరూరి లక్ష్మీనరసింహారావు ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ట్రెజరర్ కొత్త మాస్ రామారావు తదితరులు పాల్గొన్నారు .





## వైఎస్ఆర్ కాలనీలో రోడ్లు డ్రైనేజీలను

# ఏర్పాటు చేయండి సారూ

**కౌతాళం, సెప్టెంబర్09(నవభూమి న్యూస్):** కౌతాళంలోని వైయస్సార్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు,వీధి దీపాలు, త్రాగునీటి సమస్యల ఉన్నాయని, వెంటనే ఏర్పాటు చేయాలని కాలనీవాసులు సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం కౌతాళం ఎంపీడీవో సుబ్బరాజు, డిప్యూటీ తహసిల్దార్ వీరేంద్ర గౌడ్, ఏపివో జుబేర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివప్ప, వీఆర్వో ఆదెప్పతో కలిసి తెలుగు రైతు జిల్లా కార్యదర్శి అల్లూరి వెంకటపతి రాజు పరిశీలించారు. వారికి కాలనీ ప్రజలు పలు సమస్యలపై వివరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజీ లేక మోకాళ్ళ లోతు నీళ్లు నిలబడి గుంతలుగా మరి నడవడానికి వీలు లేక బురద మయంగా మారిందన్నారు. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, గత పాలకులకు మరియు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. సమస్యలు విన్న అల్లూరి వెంకటపతి రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాలకులు అధికారులు ప్రజలు నివసిస్తున్న కాలనీలో కాకుండా ఎక్కడో అడవుల్లో వంకల దగ్గర జగనన్న కాలనీ అని పేరు చెప్పి అరకొర నిధులు ఖర్చు చేసీ మిగతాది పందికొక్కుల దోచుకున్నారన్నారు. ఈ కాలనీలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులను వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు. అనంతరం ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి డాక్టర్లతో మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలు కురవడంతో సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు మరియు అనారోగ్యంతో వచ్చిన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.రాజనంద్, నరసప్ప, గొట్టయ్య, లింగేష్,ఎరిగేరి బసవరాజు, శ్రీరాములు,వీరేష్,వన్నూర్,గురు పాల్గొన్నారు.



# వరదలకు ధ్వంసమైన బర్రెల గ్రౌండ్‌ని మరమ్మతులు చేయండి

### సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు



**జగ్గయ్యేపేట , సెప్టెంబర్ 9(నవభూమి):** జగ్గయ్యపేట పట్టణంలో పాలేరు ఒడ్డున గల వైకుంఠ పురి స్థలాలు(స్మశాన వాటిక) వరదల కారణంగా ధ్వంసం అవడంతో ప్రజలకు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.ఇప్పటికే ముక్త్యాల రోడ్డు, రైల్వే బ్రిడ్జి పాలేరు ఒడ్డున గల బిసిలైన పద్మశాలి, వడ్డెర, ముదిరాజు,రజక కులాలకు చెందిన స్మశాన స్థలానికి ప్రహరి గోడలు,కర్మ కాండాల గద్దులు సుమారు రెండు కోట్ల రూపాయల నిర్మాణం చేయబడి ఉంది.పాలేరు వరద ఉధృతికి గోడలు, రోడ్డు,మట్టి కొట్టుకుని పోయ్యాయని, ప్రస్తుతం ఎవ్వరైన మరణించిన వారిని దానం చేయాలన్న,కర్మకాండలు చేసే పరిస్థితులు లేకుండా పోయింది.ప్రభుత్వం వరదలలో నష్టపోయిన బిసి మరియు పాలేరు ఒడ్డున గల స్మశాన వాటిక స్థలాన్ని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలని,వరదలలో నష్టపోయిన స్మశాన వాటిక స్థలాన్ని నష్టాని అంచనాలు వేసి మర్మతులు చేసి ప్రజా అవసరం కోసం పునః నిర్మించాలని సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు మండల తహశీల్దార్ గారికి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో పొట్టాబత్తిన పాండు రంగారావు,పొట్టాబత్తిన శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బుడమేరు గట్ల బలోపేతం పనులు



**కొండపల్లి, సెప్టెంబర్ 9(నవభూమి):** బుడమేరు మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ,ఎక్కడెక్కడ గట్లు బలహీనంగా ఉన్నాయో మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు లు పరిసించారు.ఈలప్రోలు దగ్గర గద్దే కాలువ లాకుల దగ్గర దెబ్బతిన్న ప్రాంతంలో గండ్లు పడిన చోట వేగంగా జరగుతున్న గట్టు బలోపేత పనులను చూసి, బలహీనంగా ఉన్న గట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

# పెద్దేరు జలాశయాన్ని సందర్శించి జిల్లా కలెక్టర్

**మాడుగుల సెప్టెంబర్ 9 నవభూమి** మాడుగుల మండలం లోని జాలంపల్లి లో పెద్దేరు జలాశయాన్ని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సోమవారం సందర్శించారు.జలాశయం ప్రస్తుత నీటి నిల్వను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ నెలకొన్న పరిస్థితులను పరిశీలించారు.అనంతరం ఇరిగేషన్ అధికారులతో చర్చించారు.ప్రతి రోజూ జలాశయం పరిస్థితిని అంచనా వేయాలి అని ఆమె తెలిపారు.వర్షాలు మరింత కురిస్తే పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలను అప్రమత్తం చెయ్యాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ పీ.వి. రత్నం అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గురువును గౌరవిద్దాం

### సిరికొండ మధుసూదనాచారి

### ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సిరికొండ మధుసూదనాచారి






**నెల్లూరు,సెప్టెంబర్ 9,(నవభూమి)::** ఈ ప్రపంచంలో ఎన్ని వృత్తులు ఉన్నా వారందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి ఒక్కటేనని తెలంగాణ రాష్ట్ర తొలి శాసన సభాపతి,శాసన మండలి సభ్యులు సిరికొండ మధుసూధనా చారి పేర్కొన్నారు.పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరు లోని టౌనుహాలు నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కొండా ప్రవీణ్ శంకర్ ను జీవిత సాఫల్య పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా "విద్యారత్న" అవార్డు గ్రహీతలు సయ్యద్ లాల్ సాహెబ్ (గన్నవరం), కుండా భాస్కర్ (జమ్మలమడుగు),కె. వెంకటేశ్వర్లు రాజు (తిమ్మాయ పాలెం), మీసాల వజ్రమ్మ (బుచ్చి), కె.ఎస్.వి.కిరణ్ కుమార్ (నెల్లూరు), కొర్రపాటి వెంకట రమణయ్య (బుచ్చి) లను ఘనంగా సత్కరించారు. అనంతరం "సేవారత్న" అవార్డు గ్రహీతలు దండు ధర్మారెడ్డి (రాయచోటి), అయ్యంకి సురేష్ బాబు (ఈదర),డాక్టర్ పి.ముత్తు (నెల్లూరు)లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సత్యంజీ, పేరూరి ప్రదీప్,బొనిగి ఆనందయ్య,షేక్ పర్వీన్, అందే శ్రీనివాసులు,తమ్మినేని పాండు,డాక్టర్ కె.శ్యా%శీ%ధన్, షేక్ రియాజ్ భాషా , చీదరాల చెన్నయ్య,నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు, రవి గోగులపల్లి,వై.చంద్రశేఖర్ రెడ్డి,టి.వెంకటేశ్వర్లు, గంటా రవి కుమార్,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా ప్రవీణ్ శంకర్‌కు "జీవిత సాఫల్య పురస్కారం"

**నెల్లూరు,సెప్టెంబర్ 9,(నవభూమి)::** గురువులను మనం గౌరవించాలని తెలంగాణ రాష్ట్ర తొలి శాసన సభాపతి,శాసన మండలి సభ్యులు సిరికొండ మధుసూధనా చారి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరు లోని టౌనుహాలు నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కొండా ప్రవీణ్ శంకర్ ను జీవిత సాపల్య పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సత్యంజీ, పేరూరి ప్రదీప్,షేక్ పర్వీన్,అందేశ్రీనివాసులు, తమ్మినేని పాండు,డాక్టర్ కె.శ్యా%శీ%ధన్, నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు,రవి గోగులపల్లి,వై.చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# ఏపీఈజేయూ 4వ జిల్లా మహాసభ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు,సెప్టెంబర్ 9,(నవభూమి)::** ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీఈజేయూ) శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా 4వ మహాసభ ఈ నెల 17వ తేదీన జరిగే పోస్టర్ ను కలెక్టర్ ఓ. ఆనంద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉడతా రామకృష్ణ,రాష్ట్ర కో కన్వీనర్ గట్టుపల్లి శివకుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ జరగనున్న 4వ జిల్లా మహాసభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎడిటర్లు,సబ్ ఎడిటర్లు ఫోటో, వీడియో జర్నలిస్టులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.2016 వ సంవత్సరం నుండి నెల్లూరు జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ అసోసియేషన్ గా,యూనియన్ గా బాధ్యతలు నిర్వహించామని తెలిపారు.అధికారుల అండదండలతో జిల్లా స్థాయి పత్రికలకు రెండు అక్రిడేషన్లు గతంలో సాధించామని గుర్తు చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులో 50% రాయితీని కూడా గతంలో వచ్చే విధంగా కృషి చేశామని అన్నారు. అలాగే స్థానిక పత్రిక సంపాదకులకు ఆర్టీసీ స్టేట్ బస్ పాస్ వచ్చేందుకు కృషి చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సరళమ్మ,షేక్ రిజ్వాన్,కలికి ఉదయ్ కుమార్ రెడ్డి,ఆవుల వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# జల దిగ్బంధంలో చిక్కుకున్న మామిడి పాలెం గిరిజనులు

**మాడుగుల సెప్టెంబర్ 9 నవభూమి** మాడుగుల మండలంలో శంకరం పంచాయితీ లో మామిడి పాలెం గ్రామం లో గిరిజనులు జలదిగ్బంధంలో చిక్కు కున్నారని ఆదివాసి గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడుగుల మండలంలో శంకరం పంచాయతీలో గిరిజన గ్రామమైన మామిడి పాలెం గిరిజన గ్రామానికి శంకరం ఉరకగడ్డ రిజర్వాయర్ ఉరకగడ్డ నీరు ఎక్కువగా రావడంతో గిరిజనులు గెడ్డ దాటలేక రెండు రోజుల నుండి రాకపోకలు జరగలేదని తెలిపారు.మామిడి పాలెం గ్రామానికి రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అకాల వర్షాలకు ఉరకగెడ్డ నీరు పొంగి పారడం తో గ్రామస్తులు అంతా ఆకలితో పస్తులు ఉండాల్సి వస్తుంది.ఆ గ్రామం తో పాటు తాటిపర్తి పంచాయతీలో అజయ పురం జాలం పల్లి పంచాయతీలో గొప్పురు సిరిపురం అవురువాడ పంచాయతీలో కొండవీది పెద గొర్రెగెడ్డ చిన గొర్రెగెడ్డ చీడికాడ మండలంలో రెల్లలపాలెం గోడుగు మామిడి చెరుకుపల్లి మల్లిపాడు జాజులపాలెం బందవీదీ కోత్తవీదీ గ్రామాలు కోనాం సంతకు మాడుగుల సంతకు వచ్చి సామాన్లు తీసుకు వెళ్లే పరిస్థితి కూడా లేకపోవడం గిరిజనులు ఆకలితో కోట్టి బిట్టు ఆడడం గ్రామాన్ని కుదింపజేసింది.ఇలాంటి వరదల్లో చిక్కుకు పోయిన గ్రామ ప్రజలు గత రెండు సంవత్సరాలు గా అనారోగ్యం పాలైన వారిని గ్రామస్తుల ఆస్పటల్ తీసుకువెల్ల లెకపోవడం వలన గెడ్డ దాట లేకపోవడం వైద్య సదుపాయాలు అందకపోవడంతో మరణించడం జరిగింది.పిల్లలు స్కూల్ కి వెళ్ల లేకపోవడం తినడానికి తిండి కూడా అందక పోవడం ఆకలి పస్తులతో అలమటిస్తున్న గిరిజన కుటుంబాలకు మరిన్ని తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో లేక బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు.ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే మామిడి పాలెం గిరిజన గ్రామానికి బ్రిడ్జి నిర్మాణం చేసి రోడ్డు సదుపాయం కల్పించాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి డిమాండ్ చేశారు.వీరివెంట ఉండూరు ఈశ్వరరావు తార దేముడమ్మ దారపర్తి బాలరాజు సోమల నూకాలమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.



## కొవ్వలి రాజులపేట విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో గణపతి మహోత్సవాలు



**దెందులూరు ,సెప్టెంబర్9: (నవభూమి)** బొజ్జ గణపయ్యకు పూజలు చేసేందుకు గ్రామాలలో భక్తులు బారులు తీరారు. దెందులూరు మండలం కొవ్వల గ్రామంలో వేంచేసియున్న శ్రీ వినాయక స్వామి ఉత్సవాలు రాజుల పేట విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు విఘ్నేశ్వర యూత్ కుర్రాళ్ళు భారీ ఏర్పాట్లు చేశారు. రెండవ రోజైన ఆదివారం నాడు సాయంత్రం వడ్లపట్ల నానాజీ, మమత దంపతులు వినాయక స్వామికి ప్రత్యేక పూజలు చేసారు. భక్తులు స్వామి వారికి వివిధ నైవేద్యాలను అందజేశారు అనంతరం ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర యూత్ సభ్యుల మాట్లాడుతూ కొవ్వలి రాజుల పేటలో గత 18 సంవత్సరాల నుంచి వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం కూడా ఐదు రోజుల పూజ నిర్వహించి భారీ ఊరేగింపు మేళతాళాల నడుమ స్వామివారి నిమజ్జనం చేయడం జరుగుతుందని అనంతరం ఆరవ రోజు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర యూత్ సభ్యులు మరియు భారీగా భక్తులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు



**మాడుగుల సెప్టెంబర్ 9 నవభూమి** మాడుగుల నియోజక వర్గం దేవరాపల్లి మండలం లోని వాలాబు పంచాయితీ లో ఇటీవల వచ్చిన తూఫాన్ ధాటికి వరదలో చిక్కుకున్న 15 కుటుంబాల ను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్ రావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



**చిన్నగంజాం సెప్టెంబరు 9 ( నవ భూమి)** పెదగంజాం లోని పల్లెపాలెం శివారులో పెద్దపల్లి పాలెం గ్రామం కు చెందిన దండుప్రోలు సోమయ్య చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం వెలుగు చూసింది. పల్లెపాలెం శివారులో వ్యక్తి మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న చిన్నగంజాం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. బంధువులకు సమాచారం అందించారు. మృతుడికి ఇటీవలే వివాహమైంది. అయితే అప్పుల బాధతోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్థానికులు భావిస్తున్నారు.

## పట్టపగలే చిరుతపులిదాడి

# రెండు మేకల మృతి

- వారుసదాడులతో బెంబేలెత్తిన గొర్రెల కాపరులు
- పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు



**కోసిగి. సెప్టెంబర్9 (నవభూమి )** పట్ట పగలే చిరుతపులి దాడి చేసి రెండు మేకలను చంపి వేసిన సంఘటన మండల కేంద్రమైన కోసిగిలో కలకలం రేపింది . బాధితులు తెలిపిన వివరాల మేరకు కోసిగి గ్రామానికి చెందిన వక్రాని దస్తగిరి అనే మేకల కాపరి ప్రతి రోజు మాదిరిగానే సోమవారం నాడు కూడా మేకల మందను కరెంట్ ఆఫీస్ సమీపంలో తిమ్మప్ప కొండ ప్రాతంలో మేపుతున్నాడు. అయితే మాటువేసి ఉన్న చిరుతపులి ఎటువైపు నుండి వచ్చిందో తెలియదు కాని ఒక్కసారిగా మేకల పై మెరుపు దాడి చేసి ఒక మేక రక్తం పూర్తిగాతాగి , మరొక మేక పై దాడిచేసింది.వెంటనే అప్రమత్తమైన మేకల కాపరి దస్తగిరి కుక్కల సహాయంతో అరుపులు కేకలు వేయడంతో చిరుతపులి అక్కడినుండి కొండలోకి జారుకుంది . మేకల కాపరి దస్తగిరి వెళ్లి చూడగా రెండు మేకలు మృతి చెంది పడివున్నాయి. వీటి విలువ దాదాపు 16 వేలు ఉంటుందని దస్తగిరి తెలుపుతు కన్నీటి పరియంతం అయ్యారు.అలాగే రెండు రోజుల క్రితం కూడా ఇదే ప్రాంతంలో ఉన్న నాయిని నరసప్ప గొర్రెల దొడ్డిపై అర్ధరాత్రి దాడి చేసి చిన్న గొర్రెపిల్లను సైతం కొండలోకి ఎత్తుకెళ్లినట్లు తెలిసింది.తరుచూ చిరుతపులి దాడి వల్ల కొండ శివారు ప్రాంతంలో నివాసం వుండే ప్రజలకు కూడా కంటిమీద కునుకులేకుండా పోయిందని వాపోతున్నారు. ఇప్పటికీ వరకు గొర్రెల కాపరికి దస్తగిరి కి చెందిన 8 జీవాలను చిరుతపులి దాడి చేసి చంపివేసినట్లు తెలిపారు.కొన్నింటికి ఫారెస్ట్ అధికారులు పోస్ట్ మార్టం నిర్వహించి నప్పటికి ఎటువంటి నష్టపరిహారం రాలేదని వాపోయారు.మరికొన్నిటిని పట్టించుకున్న పాపానికి పోలేదని తెలిపారు.ఏదైనా సంఘటన జరిగితే ఫారెస్ట్ అధికారులు సరిగా స్పందించకుండా తమ జీవితాలతో ఆటలాడుకొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఫారెస్ట్ అధికారులు పట్టించుకోని తమకు న్యాయం చేయాలని , అలాగే జనాల మధ్య సంచరిస్తున్న చిరుతపులులను బంధించి జూకు తరలించాలన్నారు.

## శ్రీ కట్ట పుట్టాలమ్మ దేవాలయంలో

# ముదురుతున్న వివాదం

- ధర్మకర్త వాసును పోలీస్ స్టేషన్‌లో నిర్బంధం

**రేణిగుంట,సెప్టెంబర్9(నవభూమి):**రేణిగుంట మండలం కరకంబాడి లో వెలసిన శ్రీ కట్ట పుట్టాలమ్మ దేవాలయంలో రోజురోజుకి వివాదం ముధరతావుంది. ఆలయ కొత్త కమిటీ సభ్యులకు ఆలయ ధర్మకర్త మధ్యలో జరుగుతున్న వివాదం రోజురోజుకి తీవ్రమవుతా ఉంది. జాతర చాటింపుతో మొదలైన వివాదం పోలీస్ స్టేషన్ లో మద్యస్థం జరగడంతో జాతరకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు ముమ్మరంగా జరుపుతున్నారు. అదే క్రమంలో సోమవారం గ్రామస్తులకు తెలియకుండా ఆలయ కమిటీ సభ్యులు ఆలయ హుండీ ని తెరిచి అందులో ఉండే నగదును లెక్కించటంతో మళ్లీ వివాదం మొదటికి వచ్చింది. హుండీ తెరిచిన విషయాన్ని ఆలయ ధర్మకర్త కూర కాలవ వాసు తీవ్రంగా ఖండించి సాయంత్రం గ్రామంలో విలేకర్ల సమావేశం నిర్వహిస్తున్నామని తెలపటంతో మధ్యాహ్నం కురకాలువ వాసును రేణిగుంట పోలీస్ స్టేషన్ కు పిలిపించి విచారణ పేరుతో స్టేషన్ లో నిర్బందించారు. ఈ సందర్భంగా వంశపార్య ధర్మకర్త రామచంద్రయ్య, ఆయన సతీమణి విలేకరులతో మాట్లాడుతూ ఎవరి ఆమోదం లేకుండా నలుగురు వ్యక్తులు గ్రామంలో జాతర చాటింపు వేశారని అన్నారు. జాతరను అందరి ఆమోదంతో జరుపుదాం అని అనడం వల్లనే నా కుమారుడు వాసు అక్రమంగా అరెస్టు చేశారని ఆవేదన చెందారు. ఏ తప్పు చేయని నా కుమారుడిని ఎందుకు అరెస్టు చేశారో మాకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆలయంలో వస్తున్న ఆదాయాన్ని కాజేసేందుకే కుట్ర పూరిత పనులు చేస్తున్నారని తెలిపారు. దేవాలయాన్ని దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోవాలని కోరారు.







# వినాయకుడి సేవలో నాదముని రెడ్డి





**రేణిగుంట, సెప్టెంబర్ 9(నవభూమి):** రేణిగుంట మండలం వెంకటాపురం పంచాయతీ తిమ్మయ్య గుంట అరుంధతి వాడ లో నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకలలో మూడవరోజు సోమవారం వెంకటాపురం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాదముని రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి ఘనంగా సన్మానించారు. స్వామివారికి నాదముని రెడ్డి 5016 రూపాయలను విరాళంగా అందజేశారు. అదేవిధంగా రేణిగుంట జిఎం వీధిలో శ్రీ అభయ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడు విగ్రహాన్ని నాదముని రెడ్డి దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా సత్కరించారు.

# తూఫాన్ కారణంగా నష్టాలు మిగిల్చుతున్న వరదలు

**మాడుగుల సెప్టెంబర్ 9 నవ భూమి** మాడుగుల నియోజక వర్గంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరదలు నష్టాన్ని కష్టాలను ఎదుర్కొనేల చేస్తున్నాయి.పలు చోట్ల చెట్లు ఇల్లు గోడలు కులుతుండగా కొన్ని చోట్ల పశువులు మృత్యువుకు ఆహుతి అవుతున్నాయి.ఈ క్రమంలోనే మాడుగుల మండలం లోని ఎమ్. కోడూరు గ్రామంలో ఊరూ నడి రోడ్డు పై వరద నీరు చేరింది.అక్కడ ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.అలాగే అదే గ్రామానికి చెందిన రావాల ప్రసాద్ ఇంటి ప్రహరీ గోడ కూలిపోయింది.అదే గ్రామానికి చెందిన పడాల కొండమ్మ కు చెందిన పాడి గేదే చేరులో పడి మృతి చెందినది.అలాగే మాడుగుల కండివరం గ్రామాన్ని కలిపే రోడ్డుపై చెట్టు విరిగి ప్రయాణికుల కు అంతరాయం కలిగించింది.ఈ విధంగా పలుచోట్ల కష్ట నష్టాలు ఈ తూఫాన్ కారణంగా ప్రజలు చవిచూడాల్సి వచ్చింది.







# పంట నమోదుకు 15న తుది గడువు.. ఏవో శ్రీనివాసరావు

**కొరిశపాడు, సెప్టెంబరు 9 ( నవభూమి )** కోరిసపాడు మండలంలో పంట సాగు చేసిన రైతులందరూ ఈ నెల 15వ తేదీలోగా పంట నమోదు, ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించాలని ఏవో శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. రైతులు తమ పంటలను పంట నమోదు, ఈ కేవైసీ చేయిస్తేనే ప్రభుత్వం అందించే పరిహారాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. పంటను అమ్ముకోవాలన్న పంట నమోదు చేయించాలని శ్రీనివాసరావు సూచించారు. తమ వ్యవసాయ సిబ్బంది ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటారని వారిని సంప్రదించాలని ఆయన తెలియజేశారు.



# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి ... ఎంపీడీవో సురేష్ బాబు



**కొరిసపాడు, సెప్టెంబరు 9 ( నవభూమి)** కొరిశపాడు లోని ఎస్సీ కాలనీ నందు సోమవారం ఎంపీడీవో సురేష్ బాబు పర్యటించారు. కాలనీలో పారిశుధ్యం పట్ల తీసుకుంటున్న చర్యలు గురించి ఆయన సెక్రటరీ దుర్గను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఎంపీడీవో సురేష్ బాబు సూచించారు. దోమల వలన విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టాలని ఇప్పటికే సెక్రటరీలను ఆదేశించినట్లు సురేష్ బాబు తెలిపారు. పారిశుధ్యం పట్ల ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ప్రజలకు ఏమైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# రంగయ్య అప్పారావుపేట వరద బాధితులకు కమ్మవారి ఐక్య సేవాసమితి ఆంధ్ర ప్రదేశ్ అన్నదానం

**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 09 :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామం బుడమేరు వరదల వల్ల జలదిగ్బంధంలోకి వెళ్ళింది. నివాస గృహాలు, పంట పొలాలు నీట మునిగాయి. గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలు మేరకు అధికారులు గ్రామపంచాయతీ ఆఫీసులో 200 మంది వరద బాధితుల శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలోని వారందరికీ కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం టీ స్నాక్స్, రాత్రి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కాకొల్లు అన్నామణి,సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ, గౌరవ సలహాదారులు అట్లూరి రాజశేఖర్, సహాయ కార్యదర్శి పొట్లూరి సత్య ఫణీంద్ర కుమార్,మమతల పందిరి సేవా సమితి అధ్యక్షులు లంక రమేష్, కొల్లిపర శ్రీనివాస్, కొమ్మినేని శివ, తదితరులు పాల్గొన్నారు లింగం శ్రీధర్, కాకొల్లు శేఖర్, ధోనే అశోక్, కాకులపాడు విఆర్ఓ ఝాన్సీ తదితరులు శిబిరంలో ఏర్పాటులను పర్యవేక్షిస్తున్నారు.





# నిమజ్జనానికి తరలిన గణనాథులు




**కోసిగి సెప్టెంబర్ 09(నవభూమి)** వినాయక చవితి పురస్కరించుకొని వాడవాడలా గ్రామగ్రామాన కొలువైన గణనాథులు మూడు రోజుల పూజల అనంతరం సోమవారం నిమజ్జనానికి డప్పు వాయిద్యాలతో, డాన్స్ లతో ప్రతేక అలంకరణ తో, జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ ఘనంగా గణనాథులు నిమజ్జనానికి తరలి వెళ్లారు. మూడు రోజులుగా భక్తులు గణనాథునికి,ఇష్టమైన పిండివంటలను ఏర్పాటు చేసి విశేష పూజలు చేశారు. ముఖ్యంగా కోసిగి లోని మూడవ వార్డులోని వాల్మీకి నగర్, మారెమ్మ దేవాలయం, బసవన్న కట్ట ,నాగన్న గేరి,పరుసాగేరి, బుల్లోలిగేరి ,కొండగేని గేరి,సిద్ధాప్పపాలెం , తదితర మరియు కామన్ దొడ్డి , కోల్మన్ పేట ,దుద్ధి, ఆర్లబండ ,చిన్న బొంపల్లి ,కందుకూరు, డి బెలగల్ సాతానూరు ,అగసనూరు, వందగల్లు ,జుమాలదిన్నె తదితర గ్రామాలలో కూడా కొలువైన గణనాథులు భక్తులు విశిష్ట పూజలు చేసి ఘనంగా నిమజ్జనానికి తరలించారు. ప్రతి చోట భోజనాలు ఏర్పాటు చేసారు, అలాగే స్వామి వారి లండు, టెంకాయ, పూజకు ఏర్పాటు చేసిన ఫలహారాలు, వేలంలో భక్తులు భారీ రేటుకు దక్కించుకున్నారు.గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.









## రక్షకభట్టులే బుడమేరు బాధిత కుటుంబాలకు రక్షణ వలయంగా నిలిచారు







**నందిపాడ ప్రతినిధి (నవభూమి)సెప్టెంబర్09** నందివాడ మండలంలో ఎస్.ఐ గా ఛార్జ్ తీసుకున్న అతి తక్కువ కాలంలో నందివాడ మండలాన్ని బుడమేరు ముంచైతింది చేదుర్తిపాడు,వద్దులమేరక,కండ్రిగ,పుట్టగుంట, అరివిరాల,రామాపురం,తుమ్మలపల్లి,నందివాడ,కుదరవల్లి, లక్ష్మీనరసింహపురం,గ్రామాల్లో వరద ముప్పుతో నీటమునిగిన గ్రామాల్లో వృద్ధులను చిన్నపిల్లలను బుడమేరు వాగులో రెస్క్యూటిమ్ సహాయంతో ఎంతోమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించటానికి ఆయన చేసిన సాహసాలు సహాయక చర్యలు ఒకటి అని చెప్పలేం బుడమేరు దాటిన ప్రతి ఒక్కరు ఎస్.ఐ శ్రీనివాస్ కి నమస్కరించి మీలాంటి పోలీస్ అధికారులను మునుపెన్నడు చూడలేదని ప్రశంసించి వృద్ధులు సైతం ఆయనని ఆశీర్వదించి పునరావస కేంద్రాలకు సురక్షితంగా చేరుకున్నారు. ఓ పోలీసు అధికారి వరద ముప్పు ప్రాంతాల్లో రాత్రి పగలు తేడా లేకుండా పహార కాస్తు పొంగుతున్న బుడమేరు నాలుగు అడుగుల నీటిలో విధుల నిర్వహిస్తూ ఏఒక్కరిని ప్రమాదంలో పడనీయకుండా ప్రాణానష్టం సంభవించకుండా ఎప్పటికప్పుడు బుడమేరు పరివాహక వరదబాధిత ప్రజలను అప్రమత్తం చేస్తూ పోలీసుల్లో కూడా మానవత్వం కలిగిన పోలీస్ అధికారులు ఉంటారని దానికి ప్రత్యక్ష నిదర్శనం నందివాడ ఎస్సై కె.శ్రీనివాస్ మరియు స్టేషన్ సిబ్బంది అయిన కానిస్టేబుల్ ప్రవీణ్ అని సగర్వంగా పోలీస్ డిపార్ట్మెంట్ చెప్పుకోవచ్చని ఎంతోమంది పునరావస కేంద్రాలకి సురక్షితంగా చేరుకున్నారంటే బాధితుల పట్ల ఆయనకున్న శ్రద్ధ జాగ్రత్తలు ఎప్పటికీ మర్చిపోలేరని తెలియజేశారు.ఇటువంటి విపత్తకర పరిస్థితుల్లో పోలీసుఅధికారి అయినటువంటి ఎస్.ఐ కె.శ్రీనివాస్ మానందివాడ మండలంలో ఉండడం ఎప్పుడో మాగ్రామాలు చేసుకున్న పుణ్యమని ఇటువంటి నిజాయితీ నిబద్ధత కలిగిన అధికారిని నిమిచ్చినందుకు కృష్ణాజిల్లా ఎస్.పి ఆర్.గంగాధర్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నామని ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

# వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి
- మంత్రి గొట్టిపాటి రవికుమార్





**అమరావతి, సెప్టెంబరు 9 (నవభూమి )** వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి బాధితులకు భరోసానిచ్చారు. సోమవారం నాడు సుమారు మూడు గంటల పాటు వరద ప్రభావిత ప్రాంతాలు అయిన జక్కంపూడి కాలనీ, చిట్టి నగర్, సితారా సెంటర్ ప్రాంతాల్లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిలు విస్తృతంగా పర్యటించారు. మోకాళ్ల లోతు నీటిలో మంత్రులు ఇరువురు కలిసి బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు ప్రధానంగా విద్యుత్, నీటి సరఫరా లాంటి సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకుని వచ్చారు. వరద నీరు ఎక్కువగా ఉండడం కారణంగా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యుత్ ను నిలిపి వేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. జక్కంపూడి కాలనీ లోని ప్రతీ బ్లాక్ కు విద్యుత్ ను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం రాత్రికి పూర్తి స్థాయిలో విద్యుత్ ను పునరుద్ధరించనున్నట్లు అధికారులు మంత్రులకు వివరించారు. మంత్రులు రవి కుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామిలు ముంపు బాధితులకు భోజనం, తాగునీరు, పాలు ఎలా అందుతున్నాయో అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. గతంలో ఎన్నాడూ విజయవాడ ఈ రకంగా ముంపునకు గురికావడం చూడలేదని అన్నారు. ముంపు బారిన పడిన ప్రతి ఒక్కరిని రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకుంటుందని మంత్రులు పేర్కొన్నారు. మరో వైపు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్థానికంగా విద్యుత్ అధికారులు చేపడుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు. జక్కంపూడి కాలనీలోని సబ్ స్టేషన్ దగ్గరకు వెళ్లి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విద్యుత్ పునరుద్ధరణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ఉన్న మొత్తం వెయ్యి సర్వీసులకు పూర్తి స్థాయిలో విద్యుత్ పునరుద్ధరణ జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే కాలనీలో కొన్ని బ్లాక్ లకు విద్యుత్ ను అందించినట్లు బాధితులు తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడంపై మంత్రులకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. వరద నీరు కారణంగా విద్యుత్ పునరుద్ధరణ పనులకు ఆటంకం కలిగిందని, అయినా వాటిని అధిగమించి పురుద్ధరణ పనులు పూర్తి చేశామని అధికారులు వివరించారు. ఈ క్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. కాలనీలోని బాధితులందరికి బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందిస్తామని తెలిపారు. నీటి ప్రవాహం అదుపులోకి వచ్చిన తరువాత కాలనీ మొత్తం శానిటేషన్ చేయిస్తామని హామి ఇచ్చారు. పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు, బైక్ లకు ఆయా కంపెనీలతో మాట్లాడి రిపేరు చేయిస్తామని హామీ ఇచ్చారు.









ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గళ్లా మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వరద ముంపు గ్రామాల్లో

# ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటన

- కాలువలు,డ్రైన్లలో నీటి ప్రవాహా అడ్డంకులను యుద్ధ ప్రాతిపదిగిన తొలగించాలంటూ అధికారులకు ఆదేశాలు
- వరద పెరుగుతుండడంతో అనమనపుడి ప్రజలను సురక్షిత ప్రాంతాల తరలింపుకు చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే
- ప్రజల బాధలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పడానికే పర్యటనలు చేస్తున్నా: ఎమ్మెల్యే రాము
- నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే బాధ్యత నాది అందరూ బాగుండాలనేదే నా తాపత్రయం



**కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గం సెప్టెంబర్09** నందివాడ 09: నందివాడ మండలంలో వరద ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటనలు కొనసాగుతున్నాయి. ప్రతి ముంపు గ్రామానికి వెళుతూ.... బాధిత ప్రజలకు ఎమ్మెల్యే రాము మనోధైర్యం కల్పిస్తున్నారు. అధికారులు, పార్టీ నేతలతో కలిసి ప్రత్యేక బస్సులో మండలంలోని ముంపు గ్రామాలైన తమిరిశ,అనమనపూడి, శంకరంపాడు, పోలుకొండ గ్రామాల్లో సోమవారం ఉదయం ఎమ్మెల్యే రాము పర్యటన చేపట్టారు. మండలంలోని ముంపు ప్రాంతాల ప్రజలకు చేసే సహాయ కార్యక్రమాలపై బస్సులోనీ పార్టీ నేతలకు ఎమ్మెల్యే రాము దిశా నిర్దేశం చేశారు. పర్యటనలో భాగంగా ఎక్కడికక్కడ ప్రజలు రైతులతో ఎమ్మెల్యే రాము రోడ్లపైనే సమావేశం అవుతూ ప్రజల సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. తమిరిస గ్రామంలోనీ డ్రైన్లు, పంట కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న సమస్యలను రైతులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ డ్రైనేజీ శాఖల అధికారులకు ఫోన్లు చేసి యుద్ధ ప్రాతిపదికన కాలువల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలంటూ ఆదేశించారు.అనమనపూడి గ్రామంలోకి వరద ఉధృతి పెరుగుతుండడంతో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లను ఎమ్మెల్యే రాము ఆదేశాల మేరకు అధికారులు చేపట్టారు.వాహనాలు వెళ్లలేని మారుమూల ప్రాంతాలకు సైతం మోటార్ బైక్ మరియు నీళ్లలో నడుచుకుంటూ వెళ్తున్న ఎమ్మెల్యే రాము..... ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. వరద ఉధృతినీ దృష్టిలో ఉంచుకొని కాలువల్లో నీరు దిగువకు ప్రవహించేలా చర్యలు చేపడుతున్నామని రైతులకు తెలియజేశారు.పర్యటనలో భాగంగా చంద్రయ్య డ్రైన్ లో నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాము ఎగువ నుండి వస్తున్న వరద నీటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమైన చంద్రయ్య డ్రైన్ లో నేటి ప్రవాహ వివరాలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలంటూ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ వర్షాల ప్రభావం, ఎగువ నుండి వస్తున్న వరద నీటి వల్ల మరో రెండు రోజులు ముంపు సమస్య కొనసాగుతుందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల బాధలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పడానికే తాను ముంపు గ్రామాల్లో పర్యటిస్తున్నాననీ ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రతి ఒక్కరిని వచ్చి కలవలేకపోయినా నష్టపోయిన ప్రతి ఒక్కరికి సహాయం అందించే బాధ్యత నాదని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ బాగుండాలనేదే నా తాపత్రయమని ఈ సందర్భంగా రాము అన్నారు.మధ్యాహ్నం నుండి రుద్రపాక, గాజులపాడు గ్రామాల్లో ఎమ్మెల్యే రాము పర్యటించనున్నారు.ఎమ్మెల్యే రాము పర్యటనలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, మండల పార్టీ అధ్యక్షుడు దానెటి సన్యాసిరావు, టిడిపి నేతలు ఉప్పల వెంకటేశ్వరరావు, చాట్రగడ్డ రవి,కొల్లి పెదబాబు, తమ్మారెడ్డి శీను, కరుణాకరరావు, సాయి గంగరాజు, తోట నాగరాజు, కృష్ణయ్య, మురళి, తిరుమలరెడ్డి ఎంపీ, సుబ్రమణ్యం, రెవెన్యూ మరియు పలు ప్రభుత్వ శాఖల యంత్రాంగం, పోలీసులు, పలు గ్రామాల పెద్దలు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



















